

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు 11




2లో..

## నిర్లక్ష్యంలో.. తిరుపతి జిల్లా ఆర్అండ్బీ



**కేవీబీపురం,మేజర్న్యూస్:** కేవీబిపురం మండల కేంద్రంలోని రాజుల కండ్రిగ బ్రిడ్జి సమీపంలో అనేకసార్లు రోడ్డు మరమ్మత్తులు చర్యలు చేపట్టినప్పటికీ మరియు చిన్నపాటి వర్షానికి అలాగే వాహనాలు వెళ్ళటం వలన గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలు అకస్మాత్తుగా గురి అవుతున్నారు. ఈ రహదారి కెవిబి పురం మరియు మెయిన్ రోడ్ లోనే ప్రమాదకరైనటువంటి గుంతలతో ఏర్పడడం మరియు కొండల్లో మరియు పొలాల్లో వచ్చిన నీరు ఇక్కడ చేరి ప్రధాన రోడ్డు భారీ గుంతలు ఏర్పడడానికి అవకాశం ఉంటుంది. పూర్తిగా నీళ్లు ఉండడం వలన రోడ్డుపైన వాహనాలు అకస్మాత్తుగా రావడం వలన దిగి పోవడం వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారాన్ని చూపాల్సిందిగా కోరుతున్నారు.



8లో

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు

## శాస్త్రోక్తంగా అంకురార్పణ








## కుప్పంలో దారుణం

హత్య చేసి ఇంట్లోనే పూడ్చిన వైనం
బెంగళూరులో అదృశ్యం కుప్పంలో శవం

వివరాలు 2లో




## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి..
## త్వరలో మండల కమిటీలు ఏర్పాటు

### దేవస్థానం చైర్మన్ కొట్టే సాయిప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మీడియా మిత్రులు సమావేశంలో తెలిపారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం రెంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధికి మీడియా మిత్రులు సహకారం ఉండాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రతి మండలంలో జనసేన పార్టీ మండల కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు ద్వారా జనసేన పార్టీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జి చంద్ర, జయ, కుమార్, మాధవ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## యాదమరిలో అనధికార లేఅవుట్లు

నేటికీ గత వైసిపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధి అండతో పేట్రేగి పోతున్న అనధికార రియల్ ఎస్టేట్ బకాసురులు

5 లో..

- ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి
- ఆమ్యామ్యాలతో సరిదిద్దుకుంటున్న కొంతమంది సంబంధిత శాఖ అధికారులు..
- శాసనసభ్యుల కల్లుగప్పి లేఅవుట్ల పరంపర..

**చిత్తూరుబ్యూరో, మేజర్న్యూస్:** ప్రభుత్వ మారిన ప్రభుత్వానికి చెంద వలసిన ఆదాయాన్ని దోచుకునే వ్యవస్థ మాత్రం ఏ మాత్రం మారడం లేదు. అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత ఆశయాలకు కొంతమంది అధికారులు తోపాటు కూటమి పార్టీలకే చెందిన కొంతమంది నాయకులు అభివృద్ధికి సహకరించక పోగా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారికి ప్రత్యక్ష పరోక్ష సహకారం అందిస్తూ అందిన కాడికి ప్రభుత్వ ఆదాయాన్ని వారు కూడా కాజేస్తుండడంతో ప్రభుత్వ ఆశయాలు నెరవేరడం ఎలా ఉన్నా గత పార్టీ నాయకుల ఆదాయమే కాకుండా ప్రస్తుత కూటమి పార్టీల లోని కొంత మంది నాయకులు తమ ఆదాయాలను రెట్టింపుతో పెంచుకోవడం జరుగుతోందని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

## నిర్లక్ష్యంలో.. తిరుపతి జిల్లా ఆర్అండ్బీ

**మొదటిపేజీ తరువాయి**



మండలంలోని ప్రజలు అనేక మార్లు మండల అధికారుల వాళ్లకు హెచ్చరించినా కూడా నిర్లక్ష్య వైఖరిలో వ్యవహ రిస్తున్నారని వాపోవడం జరిగింది. ఈ మార్గాన పక్కనే గ్రామ సచివాలయం ఉండటం కేవి బిపురం ఎమ్మార్వో మరియు ఎంపీడీవో అధికారులు ఇదే మార్గాన ప్రతిరోజు వెళ్ళటం జరుగుతుంది అని ఏ ఒక్క అధికారి కూడా ఈ సమస్య పైన చొరవ చూపకుండా మౌనంగా ఉండటం గమనార్హం. ఇప్పటికైనా తిరుపతి జిల్లా ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్య వైఖరిని పక్కనపెట్టి ప్రతి మండలంలోని రోడ్డులను పరిశీలన చేసి వాటికి సరైన మరమ్మత్తులను చేపట్టాలని సదరు రాజుల కండ్రిగ ప్రజలు కోరడం జరిగింది. ఇది కాకుండా తిమ్మసముద్రం గ్రామంలో కూడా చాలా గుంతలు ఏర్పడి ఉన్నాయని వాటిని కూడా మరమ్మత్తులు చేపట్టవలసిందిగా మండల ప్రజలు కోరడం జరిగింది.

## చినబాబు ను సన్మానించిన డిప్యూటీ మేయర్ ఆర్సి.మునికృష్ణ



**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మురళీమోహన్( చినబాబు) ను తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ కలసి అభినందనలు తెలిపి శాలువ తో ఘనంగా సత్కరించారు. ఆదివారం చిన్న బాబు ను అయన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ తో పాటు టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు, పాట కం వెంకటేష్, జగ్గా, ధనుంజయ్, సుబ్బు యాదవ్, దేవా చారి, హేమంత్, ముని అభినందనలు తెలిపారు.

# విశాఖ సమ్మిట్ విజయవంతం

**– సతీష్ కుమార్‌ది ముమ్మాటికి హత్య**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 14,15 తేదీల్లో వైజాగ్ వేదికగా జరిగిన సిఐఐ సదస్సు సూపర్ హిట్ అయ్యింది. ఏ.పి.ప్రగతితో పాటు ఆంధ్ర ప్రదేశ్లో నెలకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు వీలవుతుంది.స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన సాకారం దిశ గా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తెలిపారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, సి ఆర్ రాజన్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళి మోహన్, ఎమ్మెల్సీ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు లక్ష్యన్నారు.ఇప్పటికే ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఏ.పి.సి యం చంద్రబాబు ఏపీని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకురాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర మూడు ప్రాంతాల ప్రగతికి పునాదులు వేసి, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారు.సిఐఐ సమ్మెట్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు.రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు..,613 ఒప్పందాలు, 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాల కల్పనే సిఐఐ సదస్సు ముఖ్య ఉద్దేశం.గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ట ప్రపంచ చిత్ర పటంలో నిలిచింది..సిఐఐ సదస్సు ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ మారారు.. భావితరాల భవిష్యత్తు కు నిదర్శనం అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో, సిఐఐ సమ్మెట్ విజయవంతానికి కృషి చేసి, ఆంధ్ర ప్రదేశ్ ప్రతిష్టను ఇనుమడింప జేసేలా కృషి చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. పరకామణి అవినీతి కేసులో ప్రధాన సాక్షి సతీష్ కుమార్‌ది ముమ్మాటికి వైకాపా నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు హత్య చేశారని తెలిపారు. సమావేశంలో టిడిపి రాష్ట్రాధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌లు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** నారాయణవనం మండలం, భీమునిచెరువు, సరోజమ్మ చారిటబుల్ ట్రస్ట్ నందు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడ మైనది. ముఖ్య అతిధులుగా డాక్టర్ రవిరాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, సరోజమ్మ ట్రష్టి సుకన్య పాల్గొన్నారు. డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ శరీరానికి మానసిక వత్తిడి తట్టుకోవడానికి, ధ్యానం ఎంతో అవసరం, అదేవిదంగా ప్రతి రోజు నడక ముఖ్యం, నడకవల్ల బీపీ షుగర్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులను నివా రించవచ్చాన్నారు, ఈ కార్యక్రమంలో అమర ఆ హాస్పిటల్, తిరుపతి డాక్టర్ అనుదీప్, డాక్టర్ శాంతి, క్యాంపు ఆఫీసర్ హేమకుమార్, లోకేష్, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ డాక్టర్ సాయిరాం తేజ, మౌళి, స్టాఫ్ సుగుణ, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, తిరుపతి డాక్టర్ వెంకటేష్, టెక్నీషియన్ మంజనాథ్ వీరి ద్వారా 250 మంది రోగులకు పరిక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వడమైనది. కంటి పరీక్ష లు చేసుకున్న వారిలో ఐ ఆపరేషన్ కి 45మందికి శు క్లలు వల్ల ఆప్రేషన కి సెలెక్ట్ చేయడమైనది. ధ్యాన మెంబరర్స్, విజయలక్ష్మి, సునంద, సుబ్రహ్మణ్యం, మదన, సుజాత వరలక్ష్మి నాగరాజా, శంకర్ నాయుడు, శ్రీరాములు, శివ, వెంకటేష్, మురుగమ్మ మరియు పుత్తూరు పురప్రజలు, నారాయణ వనం మండల ప్రజలు పాల్గొన్నారు.

# కుప్పంలో దారుణం

హత్య చేసి ఇంట్లోనే పూడ్చిన వైనం
బెంగళూరులో అదృశ్యం..కుప్పంలో శవం
కుప్పంలో పాతిపెట్టిన యువకుడి శవం
బయటపడటం స్థానికంగా కలకలం
ఆర్థిక లావాదేవీలే హత్యకు
దారితీశాయని కుటుంబ సభ్యుల ఆరోపణ
మృతి చెందిన వ్యక్తి-సాఫ్ట్‌వేర్
ఇంజనీర్ శ్రీనాథ్‌గా గుర్తింపు
కర్ణాటక-ఆంధ్ర పోలీసులు సంయుక్త
చర్యల్లో హత్య వెలుగులోకి
ఒకప్పుడు జీవిత ఖైదు అనుభవించిన
నిందితుడు ప్రభాకర్ పేరు మరోసారి నేరంలో
బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్
నిందితుడిపై కఠిన చర్యలకు ఎమ్మెల్సీ హామీ





**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం పలార్లపల్లి పరిధిలోని జగనన్న కాలనీలో ఆదివారం వెలుగు చూసిన హత్య కేసు స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పాతిపెట్టిన స్థితిలో యువకుడి శవం బయటపడటం కుటుంబ సభ్యులను ఆవేదనకు గురిచేసింది. ఆర్థిక లావాదేవీల నేపథ్యంమే ఘటనకు కారణం అనడం మరింత సంచలనంగా మార్చాయి.

**శవం వెలికి తీయడంతో బయటపడిన నిజం**

దలవాయి కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనాథ్ అనే యువకుడు ఐదు సంవత్సరాలుగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ కుటుంబంతో అక్కడే స్థిరపడ్డాడు. అయితే గత నెల 27నుండి కనిపించక పోవడంతో భార్య అత్తిబెలే పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపా రు. మిస్సింగ్ కేసుగా నమో దైన ఈ ఫిర్యాదు సవ్యంగా దర్యాప్తు చేసి చివరకు ఇది కిడ్నాప్ కాదు, నేరుగా హత్య కేసు అని కర్ణా టక పోలీసులు గుర్తించారు. ఆధారాల ప్రకారం శ్రీనాథ్ చివరి సారిగా కుప్పం వచ్చినట్లు తేలిందని, అతని వరు సకు సోదరుడు అయిన ప్రభాకర్ వద్దకు వచ్చినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై అనుమానం పెంచుకున్న పోలీసులు ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నిజాలు బయటపడ్డాయి.

**కుప్పంలో పాతిపెట్టి హత్య దాచివేత**

కర్ణాటక పోలీసుల సమాచారంతో కుప్పం పోలీ సులు, తాసిల్దార్ పర్యవేక్షణలో జగనన్న కాలనీలోని ఒక ఇంటిలో త్రవ్వకాలు జరిపగా శ్రీనాథ్ శవం బయటపడింది. ఈ దృశ్యాన్ని చూసిన కుటుంబ సభ్యుల కన్నీటి రోదనను చూసి అక్కడి ప్రజలు ఆవేదన చెందారు.

**ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం.. మృతుడి భార్య ఆరోపణలు**



శ్రీనాథ్ భార్య మీడియాతో మాట్లాడుతూ మా కుటుంబానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు, నా భర్త మంచి ఉద్యోగం చేస్తూ మా జీవితం చాలా సుఖంగా గడుస్తోందని, మా స్తోమత చూసి ప్రభాకర్ వ్యాపారం పేరిట సాయం కోరడం జరిగిందన్నారు. లాభాలు ఇస్తానని నమ్మబ లికి సుమారు 40 లక్షలు తీసుకున్నట్టు తెలిపారు. సొమ్ము తిరిగి ఇవ్వమనడం వల్లే నా భర్త ప్రాణాలు పోయాయి అని కన్నీరుమున్నీరుగా విలపించారు.

**నిందితుడి నేరచరిత్ర.. ప్రజల్లో భయం**

ప్రభాకర్‌కు గతంలో నేరచరిత్ర ఉన్నట్లు స్థానికంగా ప్రచారం. ఒక హత్యకేసులో జీవిత ఖైదు అనుభ వించి విడుదల ఇప్పుడు మరోసారి హత్యలో పాల్పడినట్టు అనుమానం ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వ్యక్తిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ప్రజలు సైతం పోలీసులను కోరుతున్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

ఘటన గురించి సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్య క్షులు పి.ఎస్. మునిరత్నం, పీకేయం అర్బన్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిడిపి నాయకులు తదిత రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాధిత కుటుం బానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలుగు దేశం పార్టీ కూడా అన్ని వి ధాల సహకారం అందిస్తుం దని, విచారణ జరిపి నిందితుడిని చట్టరీత్యా కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు.

## జీతమో...రామ 'చంద్రా'...!

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లు జీతమో రామచంద్రా అంటూ అల్లాడిపోతున్నారు. ఈనెల జీతాలు అందక నరకయాతన అనుభవిస్తున్నారు. ఈనెల 17వ తేదీ గడుస్తున్నా ఇప్పటి వరకు వర్సిటీ అధికారులు వేతనాల ప్రస్థాన ఎత్తకపోవడంతో తాత్కాలిక భోధన సిబ్బంది పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ విషయంపై అధికారులను వేడుకున్నా ఈనెల వేతనం వచ్చేనెలలో చెల్లిస్తామని సమాధానం చెప్పినట్లు తాత్కాలిక ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల ఈఎంఐలు. బ్యాంకు రుణాలు, వడ్డీలు, కుటుంబ అవసరాల కోసం ఇంట్లో నగలు తాకట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత నెలలో ఒకటో తేదీన ఇప్పటి వరకు వేతనాలు వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రోగులకు సేవ చేయడం ఒక వరం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** రోగులకు సేవకులుగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండి పేషెంట్ కు సర్వం తానై పరిసరాలను శు భ్రపరుస్తూ సేవ చేయడం ఒక వరం లాంటిదని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సరస్వతి తెలిపారు. రాస్ సేవా నిలయం ఆధ్వర్యంలో స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్యకర్తలకు వ్యక్తిత్వ వికాసంపై ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మహిళా వర్కర్లు శక్తి యాప్ ను వినియో గించుకుని స్వీయ రక్షణ పొందాలన్నారు. విధులకు హాజరయ్యే సమ యంలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను విని యోగించుకోవాలని తెలియజేశారు. రాస్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడు తూ స్విమ్స్ ఆసుపత్రిలో రాస్ ద్వారా సేవలు అందించడం ఒక అవకా శంగా తీసుకున్నామన్నారు. వర్కర్లు, పేషెంట్లకు, ఆసుపత్రి యాజమా న్యానికి పారదర్శకమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్య క్రమంలో ఎఎస్ఐ గిరిజ, జెఎస్ఎస్ అధికారి హరి, రాస్ అధికారులు రవి అంబలగన్, సూపర్వైసర్లు ,60 మంది వర్కర్ల పాల్గొన్నారు.



# లయన్స్ ఆద్వర్యంలో వృద్ధులకు నిత్యావసరాలు




**గూడూరు, మేజర్‌న్యూస్** లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ వెస్ట్ క్లబ్స్ సేవ కార్యక్రమాలలో భాగంగా నిరుపేద వృద్ధ/లకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ ఎంజేఫ్ లయన్ వై గురునాథం మాట్లాడుతూ ప్రాజెక్ట్‌కి శాశ్వత ప్రాతిపదికన నిధులు సమకూర్చి ఇంకొంత మందిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంకి టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ లయన్ వి వెంకయ్య, ట్రెజరర్ పి ప్రసాద్, వైజేపీ క్లబ్ సెక్రటరీ లయన్ డి మురళి కృష్ణ, ట్రెజరర్ లయన్ పి గోపినాథ్ రెడ్డి, మరియు క్లబ్ సభ్యులు పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఆర్ రవీంద్రారెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ యం మురళి రాజు, లయన్ పి రాజేంద్ర ప్రసాద్, లయన్ హరి కృష్ణ, లయన్ షైక్ ఇంతియాజ్, లయన్ ఐ కావేరి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ టెన్నికాయిట్ జిల్లా జట్లు ఎంపిక




**గూడూరు, మేజర్‌న్యూస్** టెన్నికాయిట్ సబ్ జూనియర్ జట్ల ఎంపిక డిఆర్‌డబ్ల్యు కళాశాలలో నిర్వహించారు. ఆదివారం తిరుపతి జిల్లా సబ్ జూనియర్ బాలబాలి కల టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వ హించారు. జిల్లాలోని పలు విద్యాసంస్థల నుండి 50 మంది బాల బాలికలు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఈ ఎంపికలు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) సెక్రటరీ గెరిటి చెంచయ్య, ట్రెజరర్ బుసగాని మహేష్, ఉపాధ్యక్షులు పైడి కోటేశ్వరరావు, కె. వల్లికార్జున పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు పాల్గొని క్రీడలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21, 22 తేదీలలో శ్రీకాకుళం జిల్లా సొండిపూడి నందు జరుగు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, కోదండపాణి, అనూష , కృష్ణయ్య మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

## – అభివృద్ధి తమతోనే..ఎంఎల్‌ఏ పాశిం






**గూడూరు, మేజర్‌న్యూస్** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గూడూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను తుడ ఛైర్మెన్ దివాకర్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రూ.70 లక్షలతో నిర్మించిన గూడూరు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించు కోవడం పట్టణ ప్రజలకు సౌకర్యాల కల్పనలో ముందడుగు అన్నారు. గత ప్రభుత్వంలో మునిసిపాలిటీ పరిధిలో ఒక్క అభివృద్ధి పని జరిగలేదని పేర్కొన్నారు. మేము అధికారం లోకి వచ్చిన 17 నెలలో మునిసిపాలిటీ పరిధిలో దాదాపుగా 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గూడూరు చెరువు అభివృద్ధి కొరకు ఛైర్మెన్‌ని చెరువు సుందరికరణ పనులకు రూ.4 కోట్ల 80 లక్షలు మంజూరు చేయాలని కోరామని దీనిపై వెంటనే స్పందించి చెరువు సుందరికరణ కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నెలటూరు పంచాయతీ నందు కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఇక్కడ 6 మందికి సిఎంఆర్‌ఎఫ్ కింద రూ.2 లక్షల 26 వేల 800 అందించాం అన్నారు. అదే విధంగా దాదాపుగా రూ.17 లక్షలు కాజు వే నిర్మాణంకి మంజూరు చేసాం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని, అభివృద్ధి జరగాలంటే అది చంద్రన్న వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి బడుగు బలహీన వర్గాలె వెన్నెముక అని దాన్ని దృష్టిలో ఉంచుకుని పలు దేవాలయాలకు బిసిలకు ఛైర్మెన్ అవకాశం కల్పించామన్నారు. గత పార్టీలో లాగ పదవులు పెద్దోళ్ళకి కట్ట బెట్టడం లేదన్నారు. పార్టీ కోసం కష్టడిన కార్యకర్తలకే పదవులు ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17 నెలలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టం. గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పే ప్రభుత్వం మాది కాదని చెప్పామంటే చేసి చూపించే ప్రభుత్వం అన్నారు. తుడా క్ఛైర్మెన్ దివాకర్‌రెడ్డి (డాలర్) మాట్లాడుతూ తనకు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చిన ఎంఎల్‌ఏకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్‌డబ్ల్యు కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలతో కలసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెచంఉరామయ్య, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, అబ్దుల్ రహీమ్, ఇజ్రాయేల్‌కుమార్, చంద్రమౌళినాయుడు, మస్తాన్‌నాయుడు, కరుణాకర్‌రెడ్డి, మట్టం శ్రావణి, గుండాల లీలావతి, నెల్లటూరు చిరంజీవి, ఎఎంసి డైరెక్టర్ సుప్రజ వెంకటేశ్వర్లురాజు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల జీవితం ఆదర్శవంతం

## – కాలేషా మృతి ఉద్యమానికి లోటు




**గూడూరు మేజర్‌న్యూస్** కామ్రేడ్ కాలేషా మృతి ఉద్యమానికి తీరని లోటని తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి పేర్కొ న్నారు. ఆదివారం గూడూరు రెండో పట్టణంలోని కాస్మో పాలిటిన్ క్లబ్ లో కామ్రేడ్ కాలేషా సంతాప సభను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కామ్రేడ్ కాలేషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా ప్రజా నాట్య మండలి సభ్యులు క్రాంతి కుమార్ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కామ్రేడ్ కాలేషా 40 ఏళ్ల పాటు సీపీఐ లో పనిచేశారని, ఆయన తుది శ్వాస వరకు పేదల పక్షాన నిలబడి రాజీ లేని పోరాటం చేశారని పేర్కొన్నారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి పోరాడారన్నారు. సీపీఐ గూడూరు కార్యాలయానికి కామ్రేడ్ కాలేషా భవనంగా పేరు మారుస్తామని తెలిపారు. కుటుంబసభ్యులకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కేంద్ర సిఈసి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి , సీపీఎం నాయకులు ఎంబేటి చంద్రయ్య, నారా గోపాల్, గోను శివకుమార్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్ , సీపీఐ నెల్లూరు జిల్లా మాజీ సెక్రటరీ వి రామ రాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ, ఏఐటియుసి నియోజవర్గ అధ్యక్ష , కార్యదర్శులు సివిఆర్ కుమార్, నారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు సివిఎల్, సునీల్, ఇన్సాఫ్ నాయకులు జమాల్, బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య, మెడికల్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, సూళ్లూరు పేట నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏ. ఐ.టి. యు.సి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు అరవ పార్వతయ్య, దాసరి వెంకటేశ్వర్లు, జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, వైసీపీ నాయకులు నాగులు, సుభాన్, తదితరులు నివాళులు అర్పించారు.




# మెగా ఉచిత కంటి శిబిరం విజయవంతం

## – 44 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక

**కుప్పం,మేజర్ న్యూస్:** సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఆదివారం కుప్పం పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల పరీక్షా శిబిరము నిర్వహించబడినది. ఈ శిబిరానికి దాదాపు 200 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 44 మందికి కంటి ఆపరేషన్ గాను ఎంపిక చేయడం జరిగింది.. వీరికి రేపు బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది శివ ప్రకాష్ మటార్లపల్లి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ శాఖ మంత్రికి స్వాగతం పలికిన జనసేన సీనియర్ నేత పోకల జనార్ధన్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోకల జనార్ధన్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరుకు బయలుదేరి వెళ్లారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా జనసేన పార్టీ సీనియర్ నేత పోకల జనార్ధన్ తనకు దేవాదాయ శాఖ పరిధిలోని నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు.

# చెందోడులో మెడిపల్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కోట,మేజర్ న్యూస్** రక్తదానం చేయండి... ఆపదలో ఉన్న వారిని రక్షించండి అని గూడూరు కు చెందిన మేడి పల్స్ బ్లడ్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ మద్దిశెట్టి సురేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడుకె రామిశెట్టి కోరారు.ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి ల జ్ఞాపకార్థం మేడి పల్స్ బ్లడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గర్భిణీ స్త్రీలు, తల సేమియా చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేసి ప్రాణదాతలు అవుదామని ఆ ఉద్యమంలో భాగంగా ఎంవి రావు ఫౌండేషన్ నిత్యం గ్రామీణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు చిన్నారులకు ఈ రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని వారికి అందించి ప్రాణదాతలుగా చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు.ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు సర్టిఫికెట్ తో పాటు జ్యూస్ పండ్లు పంపిణీ చేసి రక్తదాతలను ప్రోత్సహించారు.అనంతరం ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పోవరపు లీలా మోహన్ కృష్ణను కార్యదర్శి ముప్పవరపు విజయలక్ష్మి మెడిప్లస్ నిర్వాహకులు ఎం.సురేష్ బ్లడ్ సెంటర్ ఇంచార్జ్ జే వంశీధర్ రెడ్డి టెక్నీషియన్లు చంద్రమౌళి, అనిల్,అశోక్ శాలువాలతో సత్కరించి బ్లడ్ సెంటర్ మెమొంటో అందజేశారు.

**CHANGE OF NAME**

I do hereby delare that my originally my name is **PALLIKONDA DORASANAMMA**. I have married one Sri Pitti Ramesh. After marriage my name was changed to **PITTI SRILATHA.** PALLIKONDA DORASANAMMA and PITTI SRILATHA belongs to me. Originally my name is called as **PALLIKONDA DORASANAMMA** Since by birth and study certificates. All transactions goving on in the name of Aadhar Card, as PALLIKONDA DORASANAMMA Wife of Pitti Ramesh. I am giving this affidavit as directed by the authorities, for clarification.

# విశాఖ సీఐఐ సమ్మిట్‌తో ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టి

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విశాఖలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్‌తో ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టి మళ్లిందని, పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ మరోసారి తమ ప్రావీణ్యాన్ని నిరూపించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ విజయవంతంగా జరగడమే కాకుండా, మొత్తంగా 613 ఒప్పందాల ద్వారా 13,25,716లక్షల కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడంపై ఎమ్మెల్యే ఆదివారం హర్షం వ్యక్తం చేస్తూ ఒకప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్.. ప్రస్తుతం మళ్ళీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుసరిస్తున్న విధానాలు, మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆకర్షితులై రాష్ట్రానికి వస్తున్నారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలకు గైడ్ చేశారని, ఫలితంగా పెట్టుబడి ఒకే ప్రాంతానికి కాకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా వెళ్లడం ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంద న్నారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాల సీలు రూపకల్పన చేసి, సింగల్ విండో సిస్టం ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం పరిశ్రమలకు ఆకర్షణకు ప్రధాన కారణమన్నారు. ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కారణంగా రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. గతంలో రాయలసీమలో పెట్టుబడులు పెట్టడానికి వెనకంజవేసిన కంపెనీలు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్థిరత్వం, పారదర్శకత చూసి ముందుకు వస్తున్నాయన్నారు. "మేడ్ ఇన్ ఏపీ" ప్రమోట్ చేస్తూ.. శ్రీ సిటీని దక్షిణ భారత దేశంలోని అత్యంత నమ్మకమైన ఇండస్ట్రీయల్ క్లస్టర్‌గా నిలబెట్టారని, భవిష్యత్తులో సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వెహికల్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో దేశంలోనే టాప్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా సిటీ నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషితో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతుందని, చిత్తూరు జిల్లాకు మంచి రోజులు వస్తాయన్నారు.

# శ్రీవారి మెట్టు వద్ద ఘనంగా కార్తీక వనభోజనం





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శ్రీవారిమెట్టు వద్దగల పార్వేట మండపంలో కార్తీక వనభోజన కార్యక్రమం జరిగింది. ఉదయం 7గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవరులను ఊరేగింపుగా పార్వేటిమండపానికి తీసుకొచ్చారు. స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం పార్వేట మండపంలో మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు కార్తీక వనభోజనోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ పి.వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్‌లు రాజ్‌కుమార్, రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు ధనశేఖర్, మునికుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# అంకుర హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే రన్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రేణిగుంట రోడ్డులోని అంకుర చిల్డ్రన్స్ అండ్ ఉమెన్స్



హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రీ మెచ్యూర్డ్ దినోత్సవం సందర్భంగా ప్రీ మెచ్యూర్డ్ బేబీస్‌కు మద్దతుగా 5కే రన్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని నేషనల్ ఫ్లాగ్ వద్ద జరిగిన కార్యక్రమానికి అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ జగదీష్, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ పార్థ ముఖ్య అతిథులుగా హాజరై 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్రీ మెచ్యూర్డ్ బేబీస్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గోదాదేవి మార్గంకు చేరుకొని, మానవహారం నిర్వహించి కాటన్ మిల్ మెయిన్ మీదుగా అంకుర హాస్పిటల్ వరకు సాగింది. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తిరుపతిలోని అంకుర హాస్పిటల్ వైద్య బృందం ద్వారా ప్రీ మెచ్యూర్ బేబీల గురించి ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి ప్రీమెచ్యూర్ బేబీకి జీవితంలో న్యాయమైన అవకాశం లభించాలనే సందేశాన్ని చేరవేయడమే మా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 37 వారాలు గర్భధారణ పూర్తయ్యే ముందు పుట్టిన శిశువులను ప్రీమెచ్యూర్ బేబీలు అంటారని, వీరు వివిధ కారణాల వల్ల ముందుగానే జన్మించడం వలన పుట్టిన తరువాత వీరు అనేక సవాళ్లను ఎదుర్కొంటారన్నారు. ఈ కారణం చేత వీళ్ళు ఎక్కువకాలం ఆసుపత్రిలో ఉండాల్సి రావచ్చు, వెంటిలేటర్ సహాయం అవసరం కావచ్చు అలాగే మరెన్నో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఇటువంటి ప్రసవాలపై ప్రజలు అవగాహన కలిగి సరైన సమయంలో వైద్యులను సంప్రదించాలన్నారు. తద్వారా పుట్టబోయే పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని ఆయన సూచించారు. అంకురా హాస్పిటల్ తాము 24 వారాల గర్భధారణ వయస్సు(6 నెలలు) నుంచీ, 600 గ్రాముల తక్కువ జన్మ బరువుతో పుట్టిన అనేక ప్రీమేచ్యూర్ బేబీలను విజయవంతంగా చికిత్స అందించమని తెలిపారు. తమ హాస్పిటల్ లో తల్లి బిడ్డలకు ప్రత్యేకమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతేకాక అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు ఉండడం వలన మా యూనిట్‌లో ప్రీమేచ్యూర్ శిశువుల జీవన రేటు 99 శాతంగా ఉందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంకుర హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూరపాటి శంకర్ రెడ్డిని కలిసిన బలిజ సంఘం నాయకులు

**బిఎన్.కండ్రిగ, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండలంలోని పలువురు బలిజ సంఘంనాయకులు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డిని కలిశారు. ఆదివారం సత్యవేడు బలిజసంఘం మండల అధ్యక్షులు, జనసేన నాయకులు బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు బలిజి సంఘం కులస్తులు తిరుపతిలో కూరపాటి శంకర్ రెడ్డి స్వగృహంలో ఆయనను కలిశారు. ఈ నేపథ్యంలో ఇక్కడ స్థానిక సమస్యలను బాలమురళీకృష్ణ శంకర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. మరమ్మతుకు గురైన పలురోడ్లను బాగు చేయాలని కోరారు. పలుచోట్ల రోడ్లు అద్వానస్థితిలో ఉందన్నారు. అలాగే బలిజ సంఘం సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వపరంగా అందాల్సిన లబ్ది అందేటట్టు చూడాలన్నారు. దీనిపై కూరపాటి శంకర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు బలిజసంఘం మండల అధ్యక్షులు బాలమురళీకృష్ణ చెప్పారు.



ఈ కార్యక్రమంలో బలిజ సంఘం కులస్తులు పలువురు మిత్రులు కలిశారు.

# రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన మంత్రి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన తిరుపతికి చెందిన తెలుగుయువత రాష్ట్ర నేత తోట వాసుదేవ్ రాయల్ ఆదివారం నెల్లూరులో రాష్ట్ర మున్సిపల్‌శాఖ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారాయణ తోటవాసుదేవ్ రాయల్‌ను అభినందించి శాలువతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కాపు కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారందరికీ రుణాలతో పాటు కాపులు ఆర్థికంగా ఎదిగేలా సాయపడాలని మంత్రి వాసుదేవ్ రాయల్‌కు సూచించారు.



# ఎన్జీఓ తాలూకా కార్యనిర్వహణ కార్యదర్శిగా చంద్రశేఖర్

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ఏపీఎన్జీఓ చిత్తూరుతాలూకా కార్యనిర్వహక కార్యదర్శిగా గుడిపాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జాన్సన్ చంద్రశేఖర్‌ను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఎన్జీవో శాఖ ఆదేశాల మేరకు జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు కె.వి.రాఘవులు ఆధ్వర్యంలో చిత్తూరు ఎన్జీఓ తాలూకాశాఖ ఎన్నికలను ఆదివారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ తాలూకా ఎన్నికలకు ఎన్నికల నిర్వహకులుగా విక్రమ్ బాలసుబ్రమణ్యం వ్యవహరించగా అబ్జర్వర్గా మురళీమోహన్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు కెవి రాఘవులు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చిత్తూరు తాలూకా ఎన్జీవో శాఖ ఎన్నికలను ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో కాలుకా పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పోటీ చేశారన్నారు. ఇందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో మిగిలిన ఆఫీస్ బ్యాలెన్స్ సంబంధించిన ఎన్నికలు కూడా నిర్వహించడం జరిగిందని అందులో ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జే.చంద్రశేఖర్ ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఆయనకు జిల్లా అధ్యక్షులు కె వి రాఘవు లతోపాటు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు. తాలూకా కార్యనిర్వహక కార్యదర్శిగా ఎంపికైన చంద్రశేఖర్ అలియాస్ చంద్ర మాట్లాడుతూ చిత్తూరు తాలూకాకు సంబంధించిన ఎన్జీవో ఎన్నికలలో తనను తాలూకా కార్యనిర్వహ కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇవ్వడం జరిగిందని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీవో సంఘ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్జీవో సేవలను తాలూకా పరిధిలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



చంద్రశేఖర్ కు అభినందనలు తెలిపిన వారిలో 37 డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రమీల ఆనంద్, జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 డివిజన్ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఎన్ హేమావతి , ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ జాన్ , ప్రముఖ న్యాయవాది భాస్కర్ లతోపాటు ప్రముఖులు ఆరని శ్రీనివాసులు, కొండ మిట్ట చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

# యాదమరి మండలంలో అనధికార లేఔట్లు

(మొదటిపేజీ తరువాయి)

అందుకు తగ్గట్టుగా యాదవరి మండల పరిధిలో కొంతమంది రియల్ ఎస్టేట్ దళారులు తమ ఆదాయాలను పెంచుకోవడానికి మండల పరిధిలోని కొన్ని పంచాయితీలలో అతి తక్కువ ధరలో భూములను కొనుగోలు చేసి ఆ భూమిలో అనధికార లేవట్లను ఏర్పాటు చేసి ఇష్టం వచ్చినట్లు వారికి ఇష్టం వచ్చిన రేట్లు నిర్ణయించి పంచాయతీలకు కట్టవలసిన ఆదాయానికి గండి పెడుతూ తమ అక్రమ ఆదాయాన్ని దర్జాగా దోచుకుంటున్నారు అనడంలో ఎలాంటి అనుమానం ఉండదని తెలుస్తోం. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు గతంలో యాదమరి మండలాన్ని తన చెప్పుడు చేతిలో పెట్టుకొని నియంతల వ్యవహరించిన ఓ వైసీపీ ప్రజా ప్రతిని పూర్తి సహాయ సహకారాలు అంంచడతో మన రాష్ట్రం నుండి కాకుండా మండలానికి కూత వేటు దూరంలో ఉన్న తమిళనాడు నుండి అనేకమంది యాదమరి మండలం పై కన్నేసి అనధికార భూ వ్యాపారాలను కొనసాగించడం జరిగిం. ప్రభుత్వ భూమి అయిన సరే ఆ భూమికి సంబంధించిన కాగితాలను ఆ ప్రజాప్రతినిధి అండ ద్వారా అవినీతికి పాల్పడే కొంతమంది అధికారుల సహకారంతో పొంది లేఅవుట్లను వేసి వ్యాపారం కొనసాగించిన సందర్భాలు గా ఉన్నాయి. ప్రభుత్వ మారిన గత ప్రభుత్వంలోని ఆ ప్రజా ప్రతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని కొంతమంది బడా నాయకులను మచ్చిక చేసుకుని వారి సహకారంతో నేటికీ ఈ అనధికార రియల్ ఎస్టేట్ దందాను కొనసాగిస్తున్నా దని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కూటమి ప్రభుత్వంలోని ఓ ఇద్దరూ నాయకులు మండలంలో తాము చెప్పిందే వేదమని తమకు తెలియకుండా ఏ కార్యక్రమాలు జరగకూడదని శాసిస్తూ గత ప్రభుత్వ ప్రజా ప్రతినికి సపోర్టుగా ఉన్నారని కూడా గుసగుసలు. పార్టీ విజయం కోసం కష్టపడిన వారిని విస్మరించి గతంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పై కేసులు నమోదు చేయించిన వారితో కుమ్మక్కై సొంత పార్టీ వారిని అనగదొక్కుతున్న కొంతమంది నాయకుల చేష్టలకు నిజంగా పార్టీ కోసం కష్టపడిన వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కూడా తెలుస్తోం. అంతేకాకుండా యాదమరి మండల పరిధిలో ఉన్న సుమారు పది పైగా ఉన్న లేఔట్లలో ఒకటి రెండు మినహా మిగిలిన లేఔట్లకు సంబంంచి ఎలాంటి అనుమతులు లేవని తెలిసిన సంబంధిత శాఖ లోని కొంతమంది అవినీతి అధికారులు ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అంంచే ఆమ్యామ్యాలను తీసుకుంటూ ఉన్నారని కూడా విమర్శలు గుప్పుమంటున్నాయి. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న యువ శాసనసభ్యులకు తెలియనీయ కుండా కొంతమంది అధికార పార్టీకి చెంన నాయకులు ఇలాంటి దందా చేస్తున్నారని కూడా కూటమి పార్టీలకే చెందిన కొంతమంది నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. యాదామరి మండలంలో కంటి చూపు మేరకు కనిపిస్తున్న లేఅవుట్లను పట్టించుకున్న అధికారులు కరువు అవడంతో ఈ మండల పరిలో ప్రస్తుతం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు యాదమరి మండల కేంద్రానికి సమీపంలో గల సిక్స్ లైన్ వద్ద లేఅవుట్ వేసి ఉండగా మిగిలిన ప్రాంతాలైన కోనపల్లి, చిన్న రెడ్డిపల్లి వద్ద తమిళనాడు రాష్ట్రం పరదరామి చెంన ఓ మాజీ సర్పంచ్ ఏర్పాటుచేసిన లేఅవుట్ తోపాటు పత్రంపల్లి, దేవళం, మాధవరం జంగాలపల్లి, జోడు చింతల పరిసర గ్రామాల్లో కూడా లేఅవుట్లు వెలిశాయి. ఇందులో 80 శాతం లేఔట్లకు ప్రభుత్వానికి సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని తెలుస్తోం. ఆ లేవట్లపై చర్యలు తీసుకునేందుకు ఏ అధికారి కూడా ఉప క్రమించక పోవడంతో రియల్ ఎస్టేట్ దందా నేటికీ కొనసాగుతూనే ఉం. అంతేకాకుండా ఇప్పటికే ఆ మండలంలో చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు అక్రమ లేవట్లు వేసిన వారి నుండి సుమారు 30 లక్షల రూపాయలకు పైగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అనధికార లేఔట్లకు సంబంధించిన పూర్తి వివరాలు అలాగే లేఅవుట్ల దంధా కు పాల్పడుతున్న వారికి అండగా ఉన్న నాయకుల వివరాలను **మరో సంచికలో పాఠకుల ముందుకు తీసుకురానున్న నేటి దినపత్రిక సూర్య.**

# విదేశీవిద్య పేరుతో మోసం చేసిన వెంకట్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలి

## ప్రభుత్వానికి బాధితుల వేడుకోలు





**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విదేశాలలో ఎంబీబీఎస్ చదివిస్తామని మాయమాటలు చెప్పి కోట్లు తీసుకుని మోసం చేసి తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేసిన వెంకట్ రెడ్డి,అతని భార్య చైతన్య రెడ్డిపై తగిన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులు మదనపల్లికి చెందిన లక్ష్మీ తాయారమ్మ,కర్నూలుకు చెందిన సాయి కిషోర్‌లు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎడ్ ప్లస్ కన్సల్టెన్సీ అధినేత మారెడ్డి వెంకట్ రెడ్డి సెంటర్ అమెరికాలో కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీ మెడికల్ కళాశాలలో తమ పిల్లలకు ఎంబిబిఎస్ చదువుకునే అవకాశం కల్పిస్తామని నమ్మించారన్నారు.దీనికి సంబంధించి ఒక్కో వ్యక్తి వద్ద 35 లక్షల ఫీజు వసూలు చేసుకుని తమ పిల్లలను ఆ యూనివర్సిటీలో చేర్పడం జరిగిందన్నారు.అక్కడి కళాశాలలో సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు లేరని చదువుకునే ఎలాంటి వెసులుబాటు అక్కడ లేవని, అవే కాకుండా తమ పిల్లలను ఒక రేకుల షెడ్డులో ఉంచడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని బాధపడ్డారు.ఈ విషయంపై తమ పిల్లలు వెంకటరెడ్డిని అడగగా,మీరేం బాధపడొద్దండి మీ సర్టిఫికెట్లు మీకు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఎనిమిది నెలల పాటు అక్కడే ఉంచడం జరిగింది అన్నారు.మొదటి ఏడాది గడిచిన తర్వాత రెండవ సంవత్సరం ఫీజు కడితేనే ఇండియాకు వెళ్లడానికి పాస్పోర్టు ఇస్తామని పిల్లలను అతను బెదిరించి ఆ ఫీజు కట్టుకున్న తర్వాతే ఇండియాకు పంపడం జరిగిందని మండిపడ్డారు. పిల్లలు ఇండియా వచ్చిన తర్వాత ఎడ్యుకేషన్ లోన్ కోసం తాము బ్యాంకుకు వెళితే కళాశాల కోడ్ నెంబర్ చెప్పాలని అక్కడ సిబ్బంది అడిగారన్నారు.దీంతో తాము వెంకటరెడ్డిని ఆ నెంబర్ చెప్పాలని అడగ్గా,అతను చెప్పకపోవడంతో తాము మోసపోయామని గ్రహించామన్నారు. ఈ క్రమంలో మేము కట్టిన డబ్బులు మాకు ఇవ్వమని అతని అడగ్గా,అతను తమపై దౌర్జన్యం చేస్తూ మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నాడని ఆవేదన వెలిబుచ్చారు.వెంకట్ రెడ్డి ద్వారా తమ పిల్లలే కాకుండా 50 మంది వరకు పిల్లలు మోసపోయారని అన్నారు. కోట్లాది రూపాయలు దోచుకుని తమ పిల్లలకు భవిష్యత్తు లేకుండా మోసం చేసిన వెంకట్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు చేతులెత్తి వేడుకున్నారు. సమావేశంలో రంగారావు శ్రీనివాసులు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# పిచ్చాటూరు మాజీ మండల అధ్యక్షుడు ఇళంగోవన్ రెడ్డికి షోకాజ్ నోటీస్

## గీత దాటారో వేటు తప్పదు కూరపాటి శంకర్ రెడ్డి

## నియోజకవర్గంపై పట్టు బిగించిన కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోనేటి ఆదిమూలం కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. అప్పటినుండి నియోజకవర్గంలో కొంతమంది నాయకులు అధిష్టాన నిర్ణయాన్ని ధిక్కరిస్తూ సస్పెండ్ అయిన ఎమ్మెల్యే వెంట ఉంటూ గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నారు. ఈ మధ్య సత్యవేడు లో లోకేష్ బాబు మీటింగ్ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సస్పెండ్‌ను వ్యతిరేకిస్తూ పిచ్చాటూరు మాజీ మండల అధ్యక్షుడు ఇళంగోవన్ రెడ్డి తన అనుచరులతో లోకేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అయితే తాజాగా బాధ్యతలు చేపట్టిన టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పిచ్చాటూరు మండల మాజీ అధ్యక్షుడు ఇళంగోవన్ రెడ్డి వలన పార్టీకి జరుగుతున్న నష్టాన్ని అధిష్టానానికి తెలియజేయడంతో పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద నుండి షోకాజ్ నోటు జారీ చేసింది. సత్యవేడు నియోజకవర్గంలో పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరుపై ఇళంగోవన్ రెడ్డి ఈ నెల 18-11-2025 ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై సరైన వివరణ ఇవ్వని పక్షంలో పార్టీ నుండి సస్పెన్షన్ తప్పదని సమాచారం.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉదయ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలనృప్పుడు 1100 నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# చారిత్రాత్మిక వేదికగా నిలిచిన విశాఖ సిఐఐ సదస్సు

## పెట్టుబడులకు ఏపీని గమ్య స్థానంగా నిలిపిన సీఎం చంద్రబాబు నాయుడు

## అన్ని ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు

## వేగంగా అభివృద్ధి చెందనున్న రాయలసీమ

## మీడియా సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మిక వేదికగా విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. విశాఖలో రెండురోజులు జరిగిన సిఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడడం మాత్రమే కాదని మన రాష్ట్రంపై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా రావడం ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుంటే ఏపీ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13,25, 716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి వారిరువురు ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని తెలిపారు. ఈ సమ్మిట్ లో పవర్ సెక్టర్ లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతోందన్నారు. దీంతో ఉమ్మడి కర్నూలు డ్రోన్ హబ్‌గా, అనంతపురం, కడప,కర్నూలు జిల్లాలు రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా, తిరుపతి మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు టెక్స్టైల్ హబ్‌లుగా నిలువనున్నాయన్నారు. ఇక రాయలసీమ కేంద్రంగా ఏరో స్పేస్ రంగాల్లో 1200కోట్లతో రేమాన్ సంస్థ పెట్టుబడులు పెట్టడం భవిష్యత్తులో రాయలసీమ ఏరోస్పేస్ సిటీగా ఎదిగేందుకు దోహదం కానుందన్నారు. గతంలో రాయలసీమలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేసిన కంపెనీలు ఇప్పుడు ప్రభుత్వ స్థిరత్వం, పారదర్శకత చూసి ముందుకు వస్తుండడంతో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందనుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. యర్రావారిపాలెం మండలం, యల్లమంద పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రెడ్డెప్పనాయుడు గత కొంత కాలంగా అనారోగ్యం బారిన పడటంతో ఆయనను పరామర్శించారు. ఆదివారం మేళ్లవారిపల్లిలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే వేంపల్లి వారిపల్లికి చెందిన సుధాకర్ తల్లి గోవిందమ్మ మరణించడంతో ఆయనను పరామర్శించారు. అలాగే గజ్జలవారిపల్లికి చెందిన నాగేశ్వరరెడ్డి అనారోగ్యం బారిన పడటంతో ఆయనను పరామర్శించారు. నెరబైలు గ్రామపంచాయతీ, పులిబోనుపల్లికి చెందిన వెంకటసిద్ధులు కుమారుడు సాయికి ఇటీవల వివాహంజరగడంతో వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు గుర్తింపు- చినబాబు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీలోనే కార్యకర్తలకు మంచి గుర్తింపు లభిస్తోందని, రాష్ట్రసూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబాబు అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం పెనుమూరులో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటున్నారని, అటువంటి వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రామన్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే గెలుపొందాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ మంచి వ్యక్తి అని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.




## ఘనంగా తోట వారి కార్తీక వనభోజన వేడుకలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక అలిపిరి సమీపంలోని దివ్యారామం నందు తోట కుటుంబాల వారి కార్తీక వనభోజన మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అఖిలభారత తోటవారి ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వనపూజా మహోత్సవం సందర్భంగా తులసి,ఉసిరి మొక్కలకు పూజలు నిర్వహించి,కార్తీక దామోదర వ్రతం, కళ్యాణ మహోత్సవం,సుమంగళి పూజ,అర్చక స్వాములు గిరీష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలశ స్థాపన చేసి,ఉసిరి,నేతి కార్తీక దీపాలను తోట కుటుంబాల వారు దంపతుల సమేతంగా దీపాలు వెలిగించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తోట జయరామయ్య, తోట వెంకటేశ్వర్లు, తోట లక్ష్మీనారాయణ, తోట రామ్ సాయి, తోట చలం, తోట లోకేష్, తోట మధు సూధన్, జగదీష్ పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్‌యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం శ్రీసత్య సాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్‌చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చున్నారు. వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చున్నారు.



## మంత్రి నారా లోకేష్‌తో రెడ్డివారి గురవారెడ్డి భేటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువనేత రాష్ట్ర ఐటీ ఉన్నత విద్యా శాఖ నారా లోకేష్‌ని మంగళగిరి కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురవారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 18 నెలలు కాలంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించి ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులు పార్టీలో జరుగుతున్న పరిణామాలు గురించి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి నారా లోకేసుకు వివరించినట్లు తెలిపారు.



## కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన





**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వమెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటిసంతకాల సేకరణకు యల్లమందలో అపూర్వ స్పందన లభించింది. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శనివారం యర్రావారి పాలెం మండలం యల్లమంద పంచాయతీ ముస్లింపేటలో పర్యటించి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. అనంతరం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం జగనన్న ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టే కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో అక్కడి మహిళలు, యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కట్టించిన మెడికల్ కాలేజీలను కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి ప్రజలకు తీరనిఅన్యాయం చేస్తున్నారని ప్రజలకు వివరించారు.

**ఇంటింటికీ తిరిగి సంతకాల సేకరణ....** కోటిసంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా యల్లమందలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించారు. ఆ సమయంలో మోహిత్ రెడ్డికి ప్రతి ఇంటా ఆత్మీయ స్వాగతం లభించింది. కూరపర్తివారిపల్లిలో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అక్కడి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో ఆప్యాయంగా పలుకరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోటి సంతకాల ముఖ్యఉద్దేశంను తెలిపి గ్రామస్తుల సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు చెంగల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, బాబి, నాగులేశు , శ్రీనివాసులు రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, చెంగల్ రెడ్డి, లక్ష్మీపతి నాయుడు, సరసమ్మ, వేణుగోపాల్ రెడ్డి, వీర నాగేంద్ర, ఎన్.రమేష్, జి.రమేష్, నాగిరెడ్డి, రమణారెడ్డి, వెంకట రమణ, రామచంద్రా రెడ్డి, వెంకట సిద్ధులు, హరినాథ్ రెడ్డి, జయంత్‌లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ పేర్లపై ప్రత్యేక పూజలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం పడుశూరమేశ్వర స్వామి ఆలయంలో సిఐఐ పెట్టుబడులు



సదస్సు విజయవంతమైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ సినీ నటులు నందమూరి బాలకృష్ణ పేర్ల మీద అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డికి ఆలయ ఈవో అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. అనంతరం వేద పండితులు ఆలయ కండువాతో సత్కరించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సదాశంకర్‌నాయుడు, సోమశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా శివ ప్రమాణస్వీకారం

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షుడుగా తాళ్లూరి శివ ఆదివారం కార్యకర్తలు అభిమానులు మధ్య గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే థామస్ ను ఎన్నడు మరువలేనని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలో పార్టీ బలోపేతానికి నా శాయశక్తుల కష్టపడతానని కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవడానికి పక్క ప్రణాళికతో ముందుకెళ్తానని అన్నారు అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రం పరుగులు పెడుతుందని యువతకు మంచి భవిష్యత్తు ఉందన్నారు తరువాత ఆయనను ఆయన అభిమానులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అధినేత పిలుపుతో కదం తొక్కుతున్న కార్యకర్తలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైద్య విద్యను అభ్యసించి, ప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాధి చేస్తోంది. ఈ దిశగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయంపై వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోని చెంబేడు గ్రామపంచాయతీలో సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు, వైసీపీ మండల కన్వినర్ ఒబ్బు



వెంకటరత్నం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ మేరకు నియోజకవర్గ వాలంటీర్‌వింగ్ అధ్యక్షులు శ్రీపురం ముని రాజ చెంబేడు గ్రామంలో వైద్యాకళాశాలను ప్రవేటీకరణను గ్రామంలోని యువతకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితంగా సాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్ర పూర్వకంగా ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు పన్నాగం పడుతున్నారని విమర్శించారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో విద్య వ్యవస్థలు అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చెంబేడు యువత రోసనూరు చిరంజీవి,రోసనూరు విజయ్,రోసనూరు పోలయ్య,సౌటూరు నాగరాజు,సౌటూరు రమణయ్య, పిన్నబత్తిన వర్మ,చి రంజీవి, మాస్, ప్రసాద్, మూరాతొట్టి రాజరత్నం, నలుగూరి విజయ్ నారాయణ, చెంబేటీ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఎం.రాజమ్మకు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ పరిశోధనా విద్యార్థిని ఎం రాజమ్మకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె డాక్టర్ వి.మాధవి మార్గదర్శకత్వంలో "అకాడమిక్ అచీవ్మెంట్ ఇన్ రిలేషన్ టు మెంటల్ హెల్త్ అకాడమిక్ స్ట్రెస్ అండ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ అమాంగ్ హైస్కూల్ స్టూడెంట్స్"అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్‌ప్రదానం చేస్తున్నారు. ఎం.రాజమ్మను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శికి సన్మానం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** పెనుమూరు మార్కెట్‌యార్డ్‌లో ఆదివారం జరిగిన ఆరు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్‌ని, కార్వేటినగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్‌రాయ్ యాదవ్‌ని, కార్వేటినగరం మండలం ప్రధాన కార్యదర్శి రాజాని, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ సోదరులు అబ్దుల్ రెహ్మాన్, ఢంకా నియాజ్, షేక్ సందాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ జమాల్ బాషా, ఇర్ఫాన్ బాషాలు పాల్గొన్నారు.



## లక్ష దీపోత్సవ కార్యక్రమం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కార్తీకమాసం ఆఖరి సోమవారం పట్టణంలోని కోనేటిలో హిందూ జాగర సమితి ఆధ్వర్యంలో లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో మండల పరిసర ప్రాంతంలోని భక్తులు పాల్గొనాలని ఆ సంఘసభ్యులు తెలిపారు.

## జీడీ నెల్లూరు మండల టిడిపి అధ్యక్షుడుగా స్వామి దాస్

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండల టిడిపి అధ్యక్షుడిగా స్వామి దాస్ ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ నాసేవలను గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించిన గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్‌కు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. అదేవిధంగా కార్యకర్తలు అండగా నిలిచినందుకు వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తర్వాత ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ఆపడం కోసమే కోటి సంతకాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైద్య కళాశాలను ప్రైవేటీకరణ కాకుండా ఆపడం కోసమే కోటిసంతకాల కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారన్నారు. ఆదివారం సి.రామాపురం కేవీబీ.పురం పంచాయతీల్లో జరుగుతున్న కోటి సంతకాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ దిశగా ఒడి ఒడిగా ముందుకు సాగుతుందన్నారు పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య విద్య అందుబాటులోకి తేవడం కోసం జగనన్న ప్రభుత్వ రంగంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి జెడ్పిటిసి ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి యూత్ అధ్యక్షులు పుష్పకాంత్ రెడ్డి నాయకులు భాస్కర్ రెడ్డి శంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి జానకి రామయ్య వినోద్ పాల్గొన్నారు.



## స్పాట్ సీట్లుకు దరఖాస్తు చేసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీడబ్ల్యూ, ఎస్‌జీఎస్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలల్లో పలు డిగ్రీకోర్సులలో మిగిలిఉన్న సీట్లకు సోమవారం నుంచి ఈనెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సంబంధిత కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రాలతో సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి, స్కాలర్‌షిప్పు వర్తించవని అధికారులు ఆ ప్రకటనలో తెలిపారు.

## శివయ్య సేవలో దేవాంగ సత్రం నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీశైలం దేవాంగసత్రం, తిరుపతి దేవాంగ సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్‌రావు కుమారుడు శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనంచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర పాల్గొన్నారు. శ్రీశైలం దేవాంగ సత్రం, తిరుపతి దేవాంగ సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గా ప్రసాద్‌రావు, కుమారుడు బొమ్మన అరవింద్, సతీమణి సురేఖలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర దగ్గరుండి స్వామి అమ్మవారి దర్శనం చేయించారు. యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్రకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.



## మోహన్ మురళికి ఘన సత్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా మోహనమురళి ఆదివారం పెనుమూరులో గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్ మురళిచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మోహన్ మురళి మాట్లాడుతూ వెదురుకుప్పం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం మోహన్ మురళిని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, చవటగుంట సింగిల్‌విండో అధ్యక్షులు బోడి రెడ్డి, సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నరసింహారెడ్డి, జయరాం రెడ్డి నూతనంగా ఎన్నికైన మోహన్‌మురళిని ఘనంగా సన్మానించారు.



## జనసేనపార్టీ ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులతో ఆత్మీయ సమావేశం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ధర్మరాజులగుడి ప్రాంగణంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆరు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్, పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సభ్యుల సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ "జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీర్పు మనకు దిక్సూచిలాంటిది. ఆ విలువలను ప్రతీ నాయకుడు మనసులో పెట్టుకొని, ప్రజలకు సేవ చేసినప్పుడే పార్టీ బలోపేతమవుతుంది. గ్రామాలు, మండలాలు స్థాయి నుంచి పార్టీ శక్తిని పెంచుకోవాలని, ప్రజల సమస్యలను పట్టించుకుని పరిష్కార మార్గాలు సూచించాలన్నారు. వచ్చేఎన్నికల్లో ప్రతి మండలం ఒక కీలకపాత్ర పోషించాలన్నారు. నాయకులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 34వ వార్డుకు చెందిన సున్నపు రాజశేఖర్ రెడ్డిని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో గాయాలు పాలయ్యారు. దీంతో గాయాలైన రాజశేఖర్ రెడ్డిని ప్రైవేట్ వాహనంలో శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్‌లో వారి కుటుంబ సభ్యులు చేర్పించారు. హాస్పిటల్ చికిత్స పొందుతున్న రాజశేఖర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించి వైద్యులతో రాజశేఖర్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన అధ్యక్షులు సురావారి సురేష్ రాయల్, పట్టణ యువజన అధ్యక్షులు మల్లెం బాకం మునికృష్ణారెడ్డి, శ్రీనివాసులు, జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.






## సంస్కృత భాషా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న డా.కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీలంకలోని కొలంబో వేదికగా వారం రోజులపాటు జరిగిన సంస్కృత భాషా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా సంస్కృత వర్సిటీ ఎడ్యుకేషన్ విభాగ అధ్యాపకులు డా.కుమార్ బాగేవాడిమఠ్ పాల్గొన్నారు. శ్రీలంకలోని 250 పిరివేణాల నుండి సంస్కృత ఉపాధ్యాయుల కోసం న్యూఢిల్లీ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నిర్వహించింది. శ్రీలంకలోని కొలంబోలోని పన్నిపిటియాలోని శ్రీదేవ్రం మహా విహారయాత్రలో ఈ కార్యక్రమం విజయవంతంగా ఆదివారం ముగిసింది. సంస్కృతం మహోత్సవంలో భాగంగా భారత్ శ్రీలంక ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విసి ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, వివిధ అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను అభినందనలు తెలిపారు.

## మామిడి రైతులకు రూ.8 ఇస్తారా.. ఇవ్వరా? : మామిడి రైతు సంఘం డిమాండ్

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** మండల మామిడి రైతుల సమావేశం కే.మునిరత్నం నాయుడు అధ్యక్షతన మోహన్ రెడ్డి సమన్వయంతో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నాయకత్వం పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మామిడి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి.మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం గుజ్జు పరిశ్రమలు ఇవ్వాల్సిన ఎనిమిది రూపాయల బకాయిలను వెంటనే రైతుల ఖాతాలు లోకి జమ చేయాలని. గుజ్జు పరిశ్రమలకు మామిడి సరఫరా చేసిన 15రోజులలోపే పేమెంట్ చేయాలనే నిబంధన వున్నా ఆరు నెలలు కావస్తున్న రైతులకు ఇవ్వకపోవడం చట్ట వ్యతిరేకమని. పర్యవేక్షించాల్సిన ప్రభుత్వం చూసిచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ 40 వేల మంది మామిడి రైతుల పక్షమా లేక 40గుజ్జు పరిశ్రమలవైపా తెల్చుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలంటే అమలవుతాయనే ఆశతో నమ్మకంతో రైతుల ఉన్నారని. ప్రభుత్వ ఆదేశాలు అమలు కాకపోతే ప్రభుత్వం ఇచ్చిన జీవోలు దండగే అన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మామిడి రైతులను రాంపులు దళారులు గుజ్జు పరిశ్రమలు మోసం చేస్తున్నాయని, గిట్టుబాటుధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.



ఇక వీటి ఆటలుసాగకుండా అడ్డుకోవాలంటే మామిడి రైతులంతా ఏకం కావాలన్నారు. మామిడి సంఘం కోశాధికారి సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి సందీప్ మామిడి రైతులను ఉద్దేశించి తమ సందేశాన్ని అందించారు. అనంతరం తవణంపల్లి మండలం మామిడి రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మునిరత్నం నాయుడు. కన్వీనర్‌గా ఎల్.మోహన్ రెడ్డి. కమిటీ సభ్యులుగా ఏ.దిలీప్‌కుమార్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి. యూ.జనార్దన్ యాదవ్. టి.నారాయణ. టి.శివాజీ వి.రమణారెడ్డి, టి.రవి, ఎస్.భాస్కర్‌నాయుడు. సురేంద్ర రెడ్డి, తులసి రామాచారి, కమలాకర్. ముని వెంకట్రెడ్డి, నిరంజన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో. వివిధ గ్రామాల నుంచి మామిడి రైతులు పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షా బంధనం, ఆలయ నాలుగు మాడ వీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించిన తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు. అంకురార్పణ ఘట్టంలో ముందుగా భగవంతుని అనుజ్ఞ తీసుకుని షోడశోపచారాలు సమర్పించారు. సమస్తమైన విఘ్నాలు తొలగేందుకు విష్వక్సేనారాధన నిర్వహించారు. ఆ తరువాత స్థల శుద్ధి, ద్రవ్యశుద్ధి, శరీర శుద్ధి, ఆత్మశుద్ధి కోసం పుణ్యాహవచనం చేపట్టారు. పుణ్యమైన మంత్రాలను పఠించి కలశంలోని నీటిని శుద్ధి చేయడాన్ని పుణ్యాహవచనం అంటారు. సభా పూజలో భాగంగా భగవంతునికి సాష్టాంగ ప్రణామం సమర్పించి అనుజ్ఞ తీసుకున్నారు. యాగశాలలో ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వహించాలనే విషయాన్ని రుత్విక్‌వరణంలో వివరించారు. అంకురార్పణ కార్యక్రమంలో ప్రధాన ఘట్టం మృత్సంగ్రహణం. అమ్మవారి ఆలయం వద్దగల శుక్రవారపు తోటలో ఈశాన్య దిశలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీభూవరాహ స్వామివారిని ప్రార్థించి, గాయత్రి అనుష్టానం, భూసూక్తం పారాయణం చేశారు. ధూపదీప నైవేద్యం సమర్పించి మాషాచోప(మినుముల అన్నం) బలిహరణ చేశారు. ఆ ప్రాంతాన్ని గోమూత్రం, గోమేయంతో శుద్ధి చేసి భూమాతను ఆవాహన చేసి వస్త్రసమర్పణగావించారు. భూమాత ఉద్వాసన అనంతరం పుట్టమన్ను తీసుకుని ఆలయానికి వేంచేపు చేశారు. యాగశాలలో వాస్తుదోష నివారణ కోసం హవనం నిర్వహించారు. ఆ తరువాత పాలికల్లో మట్టిని, నవధాన్యాలను ఉంచి పసుపునీళ్లు చల్లి బీజావాపనం చేపట్టారు. అనంతరం నివేదన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీ కృష్ణ, ఆలయ డెప్యూటి ఈఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, అర్చకులు, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.















## క్రీడాకారులకు శాప్ చైర్మన్ అభినందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులను చైర్మన్ అనిమిని రవి నాయుడు అభినందించారు. తిరుపతి చెందిన షూటర్ పలినాట్ హితేష్ 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్‌కు, అలాగే డిసెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగబోయే 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌కు జాతీయ స్కేటర్ దేవిశ్రీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు వీరు ఇరువురు ఆదివారం శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడును మర్యాద పూర్వకంగా కలశారు. క్రీడాకారులను సత్కరించి జాతీయస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఇరువురు ఆటగాళ్లు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎస్డిఓ శశిధర్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా సింధూరం లేదా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయం. ఈ విశిష్టమైన సేవ ద్వారా అమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. ఆలయంలోని శ్రీకృష్ణ ముఖమండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయడిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, పాంచరాత్ర ఆగమసలహాదారు. మణికంఠ భట్టర్, అర్చకులు బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.









## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు
( బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116

# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయరాదు




**పలమనేరు మేజర్ న్యూస్** గత ప్రభుత్వం ప్రారంభించిన 17 మెడికల్ కళాశాలలలో 5 ఇప్పటికే ప్రారంభం కాగా మిగిలిన వాటిని పిపిపి విధానంలో నిర్వహిస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెప్పడం సరికాదని, ఆ 12 కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని చిత్తూరు జిల్లా మేధావులు ఫోరం ఏకగ్రీవ తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పలమనేరులోని మధు కళాశాల ఆవరణలో మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి అధ్యక్షతన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు ఖర్చు పెడితే కాలేజీల నిర్మాణం పూర్తయి మెరుగైన వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. రూ.5000 కోట్లు వెచ్చించడం ప్రభుత్వానికి ఒక లెక్క కాదన్నారు. ఇప్పటికే ప్రజలలో ఈ విషయమై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని, కనుక ప్రభుత్వ నిర్ణయాన్ని పునః పరిశీలన చేసి ప్రైవేటీకరణను ఆపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుష్పరాజ్ మాట్లాడుతూ.... ప్రైవేటీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఇతర పేద వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్ర విభజన జరగక ముందు మెడిసిన్ లో 15 వేల ర్యాంకు వరకు కన్వీనర్ కోటాలో సీటు వచ్చేదన్నారు. అయితే విభజన అనంతరం 5 వేల ర్యాంకుకు కూడా ఎస్సీ వర్గానికి సీటు రాలేదన్నారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సహ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందేనన్నారు. ఇప్పటికే పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. శివాలయం మాజీ చైర్మన్ టి.కె. షణ్ముగం మాట్లాడుతూ.... ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలు ఉండడం వల్ల సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ.... ప్రైవేటు రంగం వల్ల కోటీశ్వరుల పిల్లలే విద్య అభ్యసించే పరిస్థితి వస్తుందన్నారు. పెన్షనర్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ.... ప్రైవేటు విధానం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు కూడా ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. బిజెపి నాయకులు శరవణన్ మాట్లాడుతూ... మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలో నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఖర్చు భరిస్తుందన్నారు. చత్తీస్గఢ్ లాంటి చిన్న రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారంతో మెడికల్ కళాశాలను తెచ్చుకుంటుందని, అయితే మెడికల్ కళాశాలల నిర్మాణంలో అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఇంకా విశ్రాంత ఉద్యోగులు దామోదరం, జగదీష్, రామప్ప, విద్యార్థి నాయకులు హరీష్, మహేష్, ప్రైవేట్ కళాశాలల అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టిసి కార్మికుల నూతన కమిటీ ఏకగ్రీవం

పలమనేరు మేజర్ న్యూస్ పలమనేరు మండలంలో సి.ఐ.టి.యు కార్యాలయం నందు ఆదివారము 16వ తేదీన ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులు ఔట్ సోర్సింగ్ కార్మికులు వాటర్ బస్ క్లినిక్ గ్యారేజీలో పనిచేస్తున్న కార్మికులు స్వీపర్లు ఆఫీస్ బాయ్ కాంటాక్ట్ శ్రామిక మిత్రా పనిచేస్తున్న కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. సి.ఐ.టి. యు జిల్లా అధ్యక్షుడు గిరిదర్ గుప్తా మాట్లాడుతూ.... కార్మిక వర్గము ఎవరు వచ్చినా ఐక్యంగా పోరాడితే ఏ విషయమైనా సాధించగలము అదే ఉంటే తమ హక్కులను కాపాడడానికి సిఐటియు అండదండలుగా ఉంటామని తెలిపారు.వారికి ఉన్న సమస్యల పైన సిఐటియు అండదండల ఉంటారని తెలిపారు. నూతన కమిటీఅధ్యక్షుడిగా దావత్ కార్యదర్శిగా నిరంజన్,కోశాధికారి మోహన్, ఉప అధ్యక్షులుగా ఆనంద్, సహాయ కార్యదర్శులు గజేంద్ర, పూర్ణ,చాందిని, సైమాన్, కమిటీ సభ్యులు గుర్రమ్మ, హనీష్,ఆఫ్రిజిల్,నీలిమ, కృష్ణమ్మ, ను నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగినది.

## శివయ్య సేవలో పవన్ కళ్యాణ్ ఓఎస్డి కృష్ణ తేజ

### స్వాగతం పలికిన దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** , శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ ఎస్డి కృష్ణ తేజ ఆదివారం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో పాల్గొన్నారు. వారిని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి సాదరంగా స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం చైర్మన్ కొట్టి సాయి స్వయంగా వాయు లింగేశ్వరుని తీర్థప్రసాదాలు, చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయ ప్రకాష్, మహేష్, జన సైనికులు బద్రి రఘు జానీ బాయ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దండి రాఘవయ్య, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మా స్థలాన్ని మాకు ఇప్పించి న్యాయం చేయండి..

### -అధికారులకు బాధితురాలు జ్యోతీశ్వరి విజ్ఞప్తి




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** తాము సొంతంగా కొనుగోలు చేసిన ఎంఆర్ పల్లి లోని స్థలంలో ఇల్లు నిర్మాణం చేయనీకుండా కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని, జిల్లా ఉపాధికారులు స్పందించి తగిన విజయం చేసి తమ స్థలాన్ని తమకు అప్పగించాలని బాధితురాలు వి.జ్యోతిశ్వరి అభ్యర్థించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..సర్వే నెంబర్ 303/1 లో కార్పొరేషన్ ఆధీనంలో వాటర్స్ సోర్స్ గా వినియోగిస్తున్న స్థలాన్ని 1986లో తమ కోడలు తల్లి అయిన సిహెచ్.వి.నాగరత్నం,భాస్కర్ నాయుడులు మూడు సెంట్ల చొప్పున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సదరు నాగరత్నం ఆమె స్థలాన్ని తన కూతురు(తన కోడలకు) రాసి ఇవ్వడం జరిగిందని అన్నారు.తమ స్థలంలో ఉన్నటువంటి చెత్త,చదారాన్ని శుభ్రం చేసి ఇంటి నిర్మాణం కోసం ప్రయత్నించామన్నారు.అయితే రెండు నెలల క్రితం మున్సిపల్ కార్పొరేషన్ వారు తమ స్థలం వద్ద కాంపౌండ్ నిర్మాణానికి పనులు ప్రారంభించారని అన్నారు.విషయం తెలుసుకున్న తాము అక్కడికి వెళ్లి స్థలానికి సంబంధించిన పత్రాలను చూపడంతో వారు తమ స్థలాన్ని వదిలి కాంపౌండ్ నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. తరువాత ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే అక్కడి స్థానికులు ఇది స్మశాన స్థలం అంటూ అడ్డుకుంటున్నారని వాపోయారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఎం ఆర్ పల్లి న్యూ బాలాజీ కాలనీ లోని స్మశానానికి తమ స్థలానికి ఎలాంటి సంబంధం లేకపోయినా అడుగడుగునా కొందరు వ్యక్తులు అడ్డుతెగులుతూ తమను ఇబ్బందికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సందడిగా కార్తీక వనభోజనాలు



**పలమనేరు మేజర్ న్యూస్** గంగవరం మండలం మామడుగు అటవీశాఖ గజారామం నర్సరీ నందు జరిగిన కార్తీక వనభోజనాలు ఘనంగా సందడిగా నిర్వహించబడినది. పిల్లలు మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి వందలాది మంది పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం రంగురంగులుగా మారింది. పి.పి.ఎస్ అధ్యక్షులు నరసింహులు, ఎన్జీఓ సంఘ అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ...కులమతాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలను ఒకేచోట చేర్చడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని తెలుపుతూ "మన సంప్రదాయాలను పునరుజ్జీవింపజేసే కృషిలో ప్రజల భాగస్వామ్యం మా ప్రయత్నాన్ని విజయవంతం చేసింది" అని పేర్కొన్నారు. ఉసిరి వనంలోసాంప్రదాయబద్ధంగా భోజనాల ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం విజయవంతం కావడానికి నిర్వాహకులైన పిపిఎస్ కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, పొన్ముడి శ్రీపురం సీతారామయ్య, సుబ్రహ్మణ్యం పిళ్ళై,నారాయణ, రామచంద్ర, సన్నీ రాజు, విజయ్ కుమార్, రెడ్డప్ప,నాగప్ప,వెంకట్, దొరస్వామి,సాంబయ్య, జీలు భాయ్, ఫర్హాన్, సునంద, వీర భద్ర గౌడ్, జలాల్, సుదర్శనాచారి అంజమ్మ తదితరుల సేవలను పలువురు అభినందించారు. మహిళలు, పిల్లల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి నారాయణ, బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్ రాజు, ఎన్జీఓ కార్యదర్శి జయమ్మ, ఎన్జీఓ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, సంఘం ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షులు రమణ, తులసినాధం నాయుడు, శేగు రాఘవయ్య, సుకుమార్, సత్యప్రకాష్, బాస్ అధ్యక్షులు రూపేష్, కాప్పల్లి రవీంద్ర రెడ్డి, కోటి, డా. యుగంధర్,ఆనంద తీర్థ, హరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అనాధశవానికి అంత్యక్రియలు

**పలమనేరు మేజర్ న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నున్న అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆసంఘం సభ్యులుమాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణిలో 2 రోజుల క్రితం మృతి చెందాడ నన్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో పంజాణి ఎస్సై మారెప్ప సూచనల మేరకు ఆ శవానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ శివ, షణ్ముగ,తేజ,నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలయాలు చైతన్య కేంద్రాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జరిగినవి జరగబోయేవి ప్రజలు తెలుసుకునేందుకు



గ్రంధాలయాలు సామాజిక చైతన్య కేంద్రాలని ప్రముఖ కవి, రచయిత డాక్టర్ వి.ఆర్ రాసాని అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని అన్నమయ్య కూడలిలోని గ్రేడ్ 1 గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వి.ఆర్.రాసాని, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు డాక్టర్ డి.యువశ్రీ, కళా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమనాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వి.ఆర్. రాసాని మాట్లాడుతూ పుస్తకమే గురువు స్నేహితుడు అన్నారు. సామాజిక జీవన మార్గదర్శి జనానోపదేశం చేసే తల్లి తండ్రిలాంటిదన్నారు. ఎదురీత అస్త్రమైతే అనే స్వీయకవితను వినిపించారు. అనంతరం గ్రంధాలయాధికారి జె.శివప్రసాద్ కవులు జానపద కళాకారులను ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు.

## ఏఐటియుసి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### జిల్లా కార్మిక వర్గానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు

**నగరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఏఐటియుసి జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం




ఏఐటియుసి జిల్లా నాయకురాలు ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 25వ తారీఖున చిత్తూరులో జరుగు ఏఐటీయుసీ అనుబంధ సంఘాల జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలో ఉన్న కార్మిక ఉద్యోగ వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 25 వ తేదీన చిత్తూరులో జరుగు జనరల్ బాడీ సమావేశంలో కార్మిక మార్గ సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి రమేష్ గిరిబాబు హాజరై సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తారన్నారు. భవిష్యత్తులో జరుగు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో ఏఐటీయూసీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లు రద్దుచేసి, పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్‌చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన 10 గంటల పని రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణం కార్మికుల పెండింగ్ క్లైములను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య గౌరవ అధ్యక్షులు నాగరాజు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రభావతి పాట వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయకుమార్ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవిందస్వామి స్కూల్ ఆయమ్మలా యూనియన్ జిల్లా కార్యదర్శి జయ కుమారి హసీనా మధ్యాహ్నం భోజనం పథకం సంఘం జిల్లా అధ్యక్షురాలు రేష్మ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జయశంకర్ వినాయక ఏఐటీయూసీ నాయకులు సుబ్రహ్మణ్యం మోహన్ మణికంఠ లక్ష్మి కోకిల విజయశాంతి దివ్య పాల్గొన్నారు.

## ఊసరవెల్లి రాజకీయాలొద్దు: ఎమ్మెల్యే థామస్

### పార్టీకి కష్టపడిన వారికే పదవులు
### ఆరు మండలాల అధ్యక్షులుచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే
### డ్రామాలో ఆడే వారికి పదవులు ఇవ్వలేమన్న ఎమ్మెల్యే






**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఊసరవెల్లి రాజకీయాలు చేస్తే సహించబోమని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్ సుతిమెత్తంగా కార్యకర్తలకు చురకలు అంటించారు. ఆదివారం గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుల ప్రమాణస్వీకారం పెనుమూరులో జరిగింది. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ పార్టీలో ఉంటూ డ్రామాలాడే వారిని ఊపేక్షించబోమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి నష్టం చేకూర్చే ఎంతటి వారైనా సరే వారిపై చర్యలు తప్పు అని, వీటిని గ్రహించి నడుచుకోవాలని ఆయన కార్యకర్తలకు హితబోధ చేశారు. కష్టపడిన వాళ్లకి తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవులు వచ్చాయని, డ్రామాలాడే వారికి పదవులు ఇవ్వలేమన్నారు. పార్టీఅధిష్టానం మేరకే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు నియామకం జరిగిందన్నారు. అధ్యక్షుల ప్రమాణస్వీకారానికి వేలాదిమంది కార్యకర్తలు పెనుమూరుకు చేరుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. మోహన్ మురళి (వెదురుకుప్పం), పాలసముద్రం (శివయ్యనాయుడు), పెనుమూరు (రుద్రయ్య నాయుడు), గంగాధర నెల్లూరు (స్వామి దాసు), కార్వేటి నగరం (చంగల్రాయ్ యాదవ్) శ్రీ రంగరాజ పురం (జయశంకర్ నాయుడు) కార్యకర్తల నడుమ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం ముందుగా వేలాదిమంది కార్యకర్తల నడుమ ఎమ్మెల్యే ర్యాలీగా సభా వేదిక చేరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్‌కమిటీ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళత్తూరు ముంపు బాధితులకు అన్నదాన పంపిణీ : తెలుగుదేశం నేత




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కెవి బిపురం మండలం రాయలచెరువు ముంపుకు గురైన పాతపాళెం, కళత్తూరు అరుంధతి వాడలో 800 కుటుంబాలకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాసరం రమేష్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు నేపథ్యంలో రాయల చెరువుకు గండపడి అరుంధతి వాడలో ఉన్నటువంటి సుమారు 800 పైచిలుకు కుటుంబాలు వరదలో చిక్కుకొని 8 అడుగుల ఎత్తు, 2 కిలోమీటర్లు మేర వరద నీరు వల్ల నిర్వాసితులకు భారీగా ఆస్తి నష్టం సంభవించడం జరిగిందని, రేక్కాడితే గాని డొక్కాడని జీవితాల్లో ఇలాంటి విపత్తు కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి మూగజీవాల సైతం ఈ ప్రకృతి విలయానికి చిక్కుకొని మరణించడం జరిగిందని, ఎంతో ఆస్తి నష్టం జరిగిందని,ఈ విపత్తు కారణంగా రెండు మూడు రోజులుగా నిద్రాహారాలు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమని గడపడం జరిగిందని, మానవీయ కోణంలో రాజకీయాలకు, ప్రాంతాలకు, అతీతంగా ప్రతి ఒక్కరు చేయూతగా నిలవడం, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం జరిగిందని, అదేవిధంగా గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న కెవిబి.పురం మండలం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఈ అరుంధతి వాడను ఏర్పాటు చేసి వారికి నివాస గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆప్రాంత వాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, మధు, మహేష్, రాకేష్, వివేక్, కంఠా సుబ్బు,తుమ్మ బాల, జాజాల మురళి, నవీన్ పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ఆదేశాలు తుంగలో తొక్కుతున్న పరిశ్రమలు

### కార్మికులకు పని గంటలు, వేతన చట్టం అమలు చేయాలి
### ఏఎఫ్‌టియు రాష్ట్ర నేత ఎస్.మీరయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అఖిల భారత కార్మిక సంఘాలు సమైక్య ఏఐఎఫ్టియు రాష్ట్ర మహాసభలు ప్రచార కరపత్రాలను శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవనంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు రాష్ట్ర నాయకులు ఎస్. మీరయ్య, తిరుపతి జిల్లా నాయకులు విసి. వెంకటయ్య, శ్రీకాళహస్తి నాయకులు కోకిల ధర్మయ్య, సి.భాస్కరయ్య, మస్తానయ్య పాల్గొన్నారు. ఎస్.మీరయ్య మాట్లాడుతూ డిసెంబర్ 8, 9 గుంటూరు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. కార్మికులకు ఎటువంటి ప్రయోజనంలేని 4 లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరిం చాలి అని అన్నారు. న్యూ పెన్షన్ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలి. ఏపీ డి సి ఎల్ తాత్కాలిక ఉద్యోగులకు. సుప్రీం కోర్ట్ ఆదేశాలు ప్రకారం కనీస వేతనాలను అమలు జరపాలి, వారికి వైద్య బీమా సౌకర్యం కల్పించాలి, దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి. సిద్ది జిల్లా కార్మిక సంఘం నేత విసి. వెంకటయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానంలో టెంపరరీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని దీర్ఘకాలికంగా పనిచేయు తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి కాళహస్తి, పరిసర ప్రాంతాలలో వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకి కనీస వేతన చట్టం 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. ల్యాంకో ఎలక్ట్రో స్టీల్ క్యాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఈసీఎల్ శ్రీకాళహస్తి పైప్స్ అండ్ స్పాంజ్ ఐరన్ కంపెనీ, కోకోకోలా కంపెనీ, రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్ వంటి ప్రాంతాల్లో కనీసవేతనాలు అమలు జరగడం లేదు. తిరుపతి జిల్లా కలెక్టర్ లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పిఎఫ్, వైద్య సదుపాయాలు, కనీస వేతనాలు వంటి మౌలిక హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సి. భాస్కరయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య బీమా, పిఎఫ్, కనీస వేతనాలు వంటి సౌకర్యాలు ఇవ్వాలని కోరారు. మస్తానయ్య ఏఐఎఫ్టుయు మాట్లాడుతూ శ్రీసిటీలోని సెజ్ మేనకూరు సెజ్ లలో కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు, ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకొని కనీస వేతనాలు కార్మికులు భద్రత, ప్రావిడెంట్ ఫండ్ లాంటి సౌకర్యాలను కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. చేనేత రంగం పూర్తిగా దెబ్బతిన్నది, చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. కోగిలి ధర్మయ్య ఏపీఎస్ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ డ్రైవర్లు ఎక్కువ వర్క్‌లోడ్‌తో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 8 గంటలు తర్వాత ఓవర్‌టైమ్ చెల్లించాలి, బస్సులను రూట్ సర్వే చేసి టైమింగ్స్ ఫిక్స్చేయాలని, యూనిఫాం సదుపాయాలు ఇవ్వాలిని ఔట్సోర్సింగ్ కార్మికులకు లేబర్ కమిషనర్ రేట్ల ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సేఫ్టీ పనిముట్లు, ఆరోగ్య బీమా, మినిమమ్ వేజెస్ సక్రమంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో శ్రీధర్, శారద మొన్న ఒక వక్తలు ప్రసంగించారు. మహాసభ లక్ష్యాలు డిసెంబర్ 8, 9 తేదిలలో గుంటూరులో జరగనున్న మహాసభలో రాష్ట్ర, జిల్లా స్థాయి కార్మిక/ఉద్యోగులు సమస్యలపై విస్తృత చర్చలు, తీర్మానాలు చేయనున్నారు. కార్మికులు సమస్యలపై పోరాడుటకు కార్మికులంతా సహకరించాలని కోరారు.



# వైభవంగా కైలాసకోన దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం

## కూరపాటి శంకర్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టిన దేవస్థానం చైర్మన్ బాలచంద్ర నాయుడు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండలంలోని కైలాస కోనలో ఆదివారం దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాధవల నాయుడు పాల్గొన్నారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి విచ్చేసిన కూరపాటి శంకర్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించిన బాలచంద్ర నాయుడు ఆయనతో కలిసి కైలాసకోనలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ కైలాసనాదేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం కూరపాటి శంకర్ రెడ్డి సమక్షంలో చైర్మన్ గా బాలచంద్ర నాయుడుతో



పాటు 11 మంది పాలకవర్గ సభ్యులు మెంబర్లుగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. కూరపాటి శంకర్ రెడ్డి కైలాస కోన దేవస్థానంకి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నారని వారికి కావలసిన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మౌలిక వసతులతో పాటు భద్రత కారణాల దృష్ట్యా ఒక పోలీస్ అవుట్ పోస్టును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కైలాస కోన దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బాలచంద్ర నాయుడు ఆధ్వర్యంలో కైలాసకొన దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని కూరపాటి శంకర్ రెడ్డి ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులతో పాటు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు.

## సిటీ యూనిట్ ఏపీ ఎన్జీవో కార్యవర్గం ఏకగ్రీవం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీవో చిత్తూరు సిటీ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షులు రాఘవుల పర్యవేక్షణలో విక్రమ్, బాలసుబ్రమణ్యం ఎన్నికల పరిశీలకుల గా ఆదివారం ఎన్జీవో భవన్లో మురళీమోహన్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యవర్గ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్ సమర్పించడం జరిగింది. ఒక్కక్క నామినేషన్ రావడం జరిగినది కనుక వారిని ఏకగ్రీవం గా ఎనికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. యూనిట్ అధ్యక్షులు, భాను ప్రకాష్ , సహాయ అధ్యక్షుడుగా, గురునాథం, కార్యదర్శి, ప్రసాద్ బాబు, ఆర్గనైజేషన్ సెక్రెటరీ, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా, ప్రవీణ్, సుబ్రహ్మణ్యం, మురుగేష్, పవన్ కుమార్, ఉపాధ్యక్షులు సరిత , జాయింట్ సెక్రెటరీగా, సంతోష్, బాబు జై మనోహర్, బాలాజీ, కృష్ణ, గిరిధర్ రావు, జాయింట్ సెక్రెటరీ, శ్రీమతి సుమనప్రియ, కోశాధికారిగా, సుభాన్ భాష కమిటీ సభ్యులుగా, ముఖేష్, మహేష్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

